Media Release
18th December, 2022

# HAML decides to fast track Airport Metro construction

In order to start the Airport Metro Rail ground works at an early date and fast track the pre-construction activities, Hyderabad Airport Metro Ltd (HAML) has decided to take up a number of activities in a parallel processing mode. For this, it has engaged two survey teams to gather ground data for alignment finalization. The data will be crucial for deciding the location of metro pillars and stations, their heights, profile of the viaduct etc.

Starting the survey work and to give directives to the survey teams, HAML MD Mr NVS Reddy and his team of senior engineers inspected the Airport Metro route from Raidurg Metro station to Narsingi Junction today (Sunday). Walking the entire length of about 10 km, Mr NVS Reddy has given the following directives to HAML engineers and the survey teams:

Station locations shall be nearer to major road junctions and the Airport Metro corridor shall be planned for dispersed growth of the city. It shall serve not only the Airport passengers but for reverse commute also as desired by Hon'ble CM Shri K. Chandrasekhar Rao, so that even lower income groups can stay in better accommodation in the city outskirts and reach the work places etc., in the city within 20 minutes or so.

The station designs & facilities shall cater to the present and future needs of commuters from different directions of the junctions in this high growth & high rise building areas, with multi-armed skywalks landing in all directions. Ample parking facilities shall be created on the available government lands nearer to the stations.

While extending the existing corridor 3 (blue line) from Raidurg station to the new Airport Metro Raidurg station by about 900 meters, the possibility of combining the extended blue line new terminal station and the Airport Metro station shall be explored. These two new stations can be one over the other in view of the space constraints in front of L&T building and Aurobindo building after Ikea.

The Airport Metro new Raidurg station can be at the first two levels; and the extended new blue line station can be on the upper two levels. Thus it would be an integrated four level station, somewhat similar to JBS station of metro corridor 2 (green line) and Ameerpet interchange station.

The station location and entry/exits shall be planned by keeping the newly laid 400 kV Extra High voltage underground electrical cables starting from the newly built TSTRANSCO 400 kV indoor substation adjacent to the planned Airport Metro first station. Shifting of the underground Extra High voltage cable will be a time consuming and costly solution and shall be avoided.

Airport Metro viaduct crossing over Biodiversity junction flyover needs to be planned carefully and the need to shift the newly laid Extra High voltage underground cable shall be avoided. Metro pillars shall be located right next to the flyover ramp, similar to what was done near Cyber Towers junction flyover in metro first phase. Post-construction of the metro pillars adjacent to the Biodiversity flyover, it shall be ensured that the traffic flow would be smooth.

Airport Metro Biodiversity junction station shall be planned in a unique way to facilitate integration of the future BHEL-Lakdikapul Metro corridor station.

Traffic flows from all directions at Nanakramguda jn shall be analyzed to determine the location of Nanakramguda station with arms/skywalks for the benefit of passengers using the station from all directions in an easy way. The travel needs of those coming from Financial District also shall be kept in mind while designing this station. Ample parking facilities shall be planned in the adjacent vacant government lands.

Station location near Narsingi Junction shall be planned in such way that it will cater to the requirements of the huge growth of high rise commercial and residential buildings coming up in Narsingi-Kokapet& nearby areas/colonies. Passengers coming from the other side of Financial District will also have to be considered for this station design and location.

HAML Chief Electrical Engineer Mr DVS Raju, Chief Project Manager Mr B Anand Mohan, GMs Mr M Vishnuvardhan Reddy &MrRajendra Prasad Naik and senior engineers participated in the inspection.

CPRO

పత్రికా ప్రకటన

డిశెంబర్ 18, 2022

ఎయిర్‌పోర్ట్ మెట్రో నిర్మాణ పనులు వేగవంతమయ్యేలా అలైన్‌మెంట్ ఖరారు, గ్రౌండ్ డేటా సేకరణ తదితర పనులు త్వరితం చేసేందుకు రెండు సర్వే బృందాలను ఏర్పాటుచేసినట్లు ఎండి శ్రీ ఎన్వీయస్ రెడ్డి తెలిపారు. మెట్రో పిల్లర్లు, వయాడక్ట్, మెట్రో స్టేషన్ల నిర్మాణం, వాటి ఎత్తు ఎంత వుండాలనే విషయంలో ఈ డేటా కీలకమౌతుందని ఆయన అన్నారు. నేడు (డిశెంబర్ 18, ఆదివారం ఉదయం) ఈ సర్వే పనులను ప్రాంభించిన ఎండి శ్రీ ఎన్వీయస్ రెడ్డి , హెఎయంఎల్ సీనియర్ ఇంజనీర్ల బృందంతో కలిసి రాయదుర్గం మెట్రో స్టేషన్ నుండి నార్సింగి జంక్షన్ దాకా వున్న ఎయిర్‌పోర్ట్ మెట్రో మార్గాన్ని పరిశీలించారు. దాదాపు 10 కి.మీ పొడవున వున్న ఈ మార్గంలో కాలినడకన నడుస్తూ ఇంజనీర్లకు, సర్వే బృందాలకు ఎండి తగిన ఆదేశాలు ఇచ్చారు:

1. మెట్రో స్టేషన్ ల నిర్మాణం ప్రధాన రహదారి జంక్షన్‌లకు దగ్గరగా ఉండాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు ఆదేశించిన విధంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్ ను నగర విస్తరణ ప్రణాళిక లో భాగంగా నగర శివారు ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగ పడేలా తయారు చేయాలని సూచించారు. ఈ కారిడార్ కేవలం విమానాశ్రయ ప్రయాణీకులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో వుండే వారందరికీ , ముఖ్యంగా నగర శివార్లలో నివాసముండే తక్కువ ఆదాయ వర్గాల వారందరికీ కూడా వుపయోగపడేలా వుండాలని ముఖ్యమంత్రి గారి ఆదేశమని ఎండి వివరించారు. ఇక్కడ నుండి ప్రయాణీకులు తాము పనిచేసే ప్రాంతాలకు కేవలం 20 నిముషాల వ్యవధిలో చేరుకునేలా ఈ కారిడార్ను డిజైన్ చేయాలని అన్నారు.

2. ఈ ప్రాంతం ఇప్పటికే ఆకాశహర్మ్యాలతో నిండి వుంది. భవిష్యత్తులో ఈ ప్రాంత అభివృద్ధి వూహించలేనంతగా పెరుగుతుందని అంటూ, భవిష్యత్తుని దృష్టిలో వుంచుకుని ఇక్కడ నిర్మించే మెట్రో స్టేషన్లు, అవసరమైన స్కై వాక్ ల నిర్మాణంకు సంబంధించి సూచించాలని సర్వే బృందాన్ని ఎండి ఆదేశించారు. మెట్రో స్టేషన్లకు సమీపంలో వున్న ప్రభుత్వ భూములను గుర్తించి ప్రయాణీకుల వాహనాల పార్కింగ్ ఏరియా కోసం సూచించాలన్నారు.

3. రాయదుర్గ్ స్టేషన్ నుండి సుమారు 900 మీటర్ల మేరకు ఎయిర్‌పోర్ట్ మెట్రో కోసం రాయదుర్గ్ స్టేషన్‌ను పొడిగిస్తున్నప్పుడు, పొడిగించిన బ్లూ లైన్ కొత్త టెర్మినల్ స్టేషన్, ఎయిర్‌పోర్ట్ మెట్రో స్టేషన్‌లను అనుసంధానంకు సంబంధించిన అవకాశాలను అన్వేషించమన్నారు. ఈ ప్రదేశంలో

స్థలాభావం వున్నందువల్ల IKEA భవనం తర్వాత L&T - అరబిందో భవనాల ముందు ఈ రెండు కొత్త స్టేషన్‌లు ఒకదానిపై ఒకటి నిర్మించే అవకాశాన్ని పరిశీలించమన్నారు..

4. మొదటి రెండు అంతస్తుల్లో ఎయిర్ పోర్ట్ కొత్త రాయదుర్గ్ స్టేషన్, పొడిగించబడిన కొత్త బ్లూ లైన్ స్టేషన్ ఎగువ రెండు అంతస్తుల్లో ఉండేలా డిజైన్ చేయాలని అన్నారు. మెట్రో కారిడార్ 2 (గ్రీన్ లైన్) లో నిర్మించిన జెబియస్ స్టేషన్, అలాగే అమీర్‌పేట్ ఇంటర్‌చేంజ్ స్టేషన్‌ల మాదిరిగా నాలుగు అంతస్తుల్లో ఈ స్టేషన్ల నిర్మాణం వుండబోతుంది.

5. ప్రతిపాదిత ఎయిర్‌పోర్ట్ మెట్రో మొదటి స్టేషన్‌కి ప్రవేశం/నిష్క్రమణలు ప్లాన్ చేసేముందు, ఇక్కడకు దగ్గర్లోనే ట్రాన్స్కో సంస్థ ఇటీవల వేసిన 400 kV అదనపు హై వోల్టేజ్ భూగర్భ విద్యుత్ కేబుళ్ళను మార్చే అవసరం లేకుండా విధంగా ఉండాలని సూచించారు. ఈ హై వోల్టేజ్ విద్యుత్ కేబుళ్లు మార్చడం చాలా సమయం తీసుకుంటుంది,
అదే సమయంలో భారీ ఖర్చుతో కూడినది కాబట్టి
అట్టి మార్పు అవసరం లేకుండా డిజైన్ చేయాలని ఇంజనీర్లను ఎండి ఆదేశించారు.

.6. బయోడైవర్సిటీ జంక్షన్ వద్ద వున్న ఫ్లైఓవర్ మీదుగా ఎయిర్‌పోర్ట్ మెట్రో వయాడక్ట్ క్రాసింగ్‌ను జాగ్రత్తగా ప్లాన్ చేయాలి. ఇక్కడ కొత్తగా వేసిన అదనపు హై వోల్టేజ్ అండర్‌గ్రౌండ్ కేబుళ్ళను మార్చవలసిన అవసరం లేకుండా చేయాలి. అలాగే, మెట్రో మొదటి దశలో సైబర్ టవర్స్ జంక్షన్ ఫ్లైఓవర్ దగ్గర చేసినట్లు, ఫ్లైఓవర్ ర్యాంప్ పక్కనే మెట్రో పిల్లర్లు ఉండాలి. బయోడైవర్సిటీ ఫ్లైఓవర్‌కు ఆనుకుని మెట్రో పిల్లర్ల నిర్మాణం తర్వాత, ట్రాఫిక్ కు ఏమాత్రం అంతరాయం రాకుండా చూడాలన్నారు.

7. బయోడైవర్సిటీ జంక్షన్ వద్ద మెట్రే స్టేషన్‌ను ప్లాన్ చేసేటప్పుడు, ఇదే మార్గంలోనే సమీప భవిష్యత్తులో నిర్మించనున్న బిహెచ్ఇఎల్ - లక్డీ కా పుల్ మెట్రో కారిడార్ అవసరాలపై కూడా దృష్టి సారించాలని ఎండి సూచించారు.

. 8. నానక్‌రామ్‌గూడ జంక్షన్ వద్ద మెట్రో స్టేషన్ నిర్మాణ విషయంలో అక్కడ నాలుగు దిక్కుల నుండి వచ్చే ట్రాఫిక్ ని విశ్లేషించాలన్నారు. ఇక్కడ నిర్మించబోయే స్కైవాక్‌ ప్రయాణికులకు వుపయోగకరంగా వుండాలని అన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుండి వచ్చే వారి ప్రయాణ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, దగ్గరలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో విశాలమైన పార్కింగ్ సౌకర్యాలు కల్పించే

అవకాశాన్ని పరిశీలించమన్నారు.

9. నార్సింగి, కోకాపేట, మరి ఇతర సమీప ప్రాంతాలలో  వస్తున్న కొత్త కాలనీలు, వాణిజ్య సదుపాయాల అవసరాలను గుర్తించి  నార్సింగి జంక్షన్ సమీపంలో నిర్మించే మెట్రో  స్టేషన్ స్థానాన్ని ప్లాన్ చేయాలని సూచించారు.  ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు ఆవల నుండి వచ్చే ప్రయాణీకులను అవసరాలను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు.

HAML చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ DVS రాజు, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ B ఆనంద్ మోహన్, జనరల్ మేనేజర్లు శ్రీ M విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ రాజేంద్ర ప్రసాద్ నాయక్, ఇతర సీనియర్ ఇంజనీర్లు ఈ ఇన్స్పెక్షన్ లో పాల్గొన్నారు.




HAML to fast track Airport Metro construction


